# అంతర్యుద్ధం

— వీణా

ఉదయం తొమ్మిది గంటల నుండి ఉరుములతో, మెరుపులతో, కుండపోతగా, పెద్ద మోతతో, ఏక ధాటిగా కురిసిన వర్షం సాయంత్రం అయిదింటికిగాని విడిచిపెట్టనేలేదు.

కంట్రాక్టర్ రామయ్యగారి పెద్ద కుమార్తె రజని నాలుగంతస్థుల మేడలో, దిగువ భాగాన, వీధివైపునకు కిటికీలు తెరచుకున్న లైబ్రరీ రూములో కూర్చుని యింటి ముందు ప్రాంగణంలో వున్న పూల మొక్కల్నీ, ప్రహరీ గోడ వెనుక (మెయిన్ గేట్ తెరచుకున్న కారణంచేత) నడిరోడ్డుమీద వచ్చే పోయే జనాన్నీ యథాలాపంగా చూస్తోంది.

పూల మొక్కల ఆకులమీదా, మొగ్గలమీదా నిల్చిన స్వచ్ఛమైన వర్షోదక బిందువుల్ని సూర్య కిరణాలు మంచి ముత్యాలుగా మార్చివేస్తున్నవి. చూడగా, చూడగా, వర్షానికీ ప్రకృతికీ నడుమను ఏదో దగ్గర బంధుత్వమే వున్నట్టుంది. వర్షం కురిసేసరికి ప్రకృతి నెమలిమల్లే పురివిప్పుకుని, ఆడుతూ పాడుతూ ఆనందపారవశ్యంలో ఓలలాడుతుంది.

వర్షపు జల్లులు కొట్టిన చెంపపెట్టుల వలన అకాలంలో బలాత్కారంగా వికసించిన బొండు మల్లె— పదేళ్ళ వయస్సులోనే రజస్వల అయిన బాలికలా అందంకాని అందాన్ని వెదజల్లుతోంది.

జడివానకు తడిసిన భూమి జవజవ లాడుతోంది.

చల్లని వర్షవాయు తరంగాలు పూల మొక్కల మీదుగా ప్రసరించి, ప్రయాణించి, రజని మనసులో మధురమైన — ఇతఃపూర్వం తనకు అననుభూతమైన — వాంఛావేశాన్ని సృష్టించగా రజని, తనలో తనే ఏమేమో ఆనందరేఖలు సృష్టించుకుని, చిరునవ్వులు చిందులు త్రొక్కే అధరోష్ఠాల్ని అదుపులోకి తెచ్చుకుంటోంది.

పూలు! పూలు! పూలు!

పూలు చూడగానే యువతుల ఆమె మనస్సు ఏదో విధంగా గాలిలో తేలిపోతోంది. సోలిపోతోంది. చిందులు త్రొక్కి, మందాక్రాంత వృత్తాల్లో, మధుర విధుర భావనలు మేళవింప జేస్తోంది.

పూలకూ, ప్రణయానికీ ఏదో సాన్నిహిత్యమే వుండాలి మరి.

ఔను! ప్రణయానికి అధిష్ఠాన దేవత మన్మథుడు. అతడు కుసుమ శరాసనుడు. అచ్చతెనుగులో పూవింటి జోదు!

రజనికి తల్లి లేదు. ఎనిమిదేళ్ళ క్రిందటనే పోయింది. ఇప్పుడు రజనికి ఇరవైయేళ్ళు. తన చెల్లెలైనా రాగిణికి పద్దెనిమిదేళ్ళు. ఇద్దరూ, ఇంకా కన్యలే! వాళ్ళ తల్లే బ్రతికివుంటే వాళ్ళకు—అథవా రజనికి— ఏనాడో పెళ్ళయి వుండేది. దేవుడు కరుణిస్తే, ఈపాటికి, ఓ, తను బిడ్డల తల్లి అయికూడా వుండేది.

ఈ విధమైన భావన తన మనసులో పొటమరించే సరికి రజని శరీరం ఆనందపారవశ్యం వలన రోమాంచ కంచుకితమైపోయింది. ఔను! మాతృత్వం! దాంపత్యానికీ, ప్రణయానికీ పరమావధి. ఇహ పరాలకు అత్యావశ్యకమైనది. స్త్రీ జీవితంలోని వివిధ దశల్లోనూ మాతృత్వమే పవిత్రమైనదీ, గౌరవభాజనమైనదీను. మన సమాజంలో-ఆ మాటకు వస్తే, ఏ సమాజంలో అయినా సరే! —మాతకు వున్న స్థానం పితకు లేదు. భగవంతునికన్నా లేదేమో! మాతృదేవో భవ!...

## "ప్రతిపాదన"

సీతి — పని మనిషి వెనుక గదులగుండా వచ్చి రజని కూర్చున్న లైబ్రరీ రూమ్ దాటి, పూల మొక్కల నడుమ నుండి పోయి — రోడ్డు మీద నిల్చున్న తన మగణ్ని కలుసుకుంది. వా డెప్పుడు వచ్చాడో, అ దెప్పుడు గమనించిందో, ఎట్లా గమనించిందో — పరధ్యానంలో పడిపోయిన రజని చూడనేలేదు. వాళ్ళిద్దరూ రోడ్డుమీద నిల్చుని ఏదేదో మాట్లాడుకుంటున్నారు. వా డేదో పరాచి మాడి వుంటాడు. సీతి — ముఖం ముద్దుగా ముడుచుకుంది.

రజని కంటే సీతి మూడేళ్ళు చిన్నది. దాని కిప్పుడు ముగ్గురు పిల్లలు. మళ్ళీ యిప్పుడు నీళ్ళు పోసుకున్నట్టుంది. పెళ్ళినాటికి అది ప్రౌఢ యుండేది. దాని మగడు — తలుపు చెక్కంత వక్షంతో, మెలి తిరిగిన మీసాలతో, కండలు తిరిగిన దండలతో, ఓ చిన్ని యమభటుడిలా వుండేవాడు. "అట్లాంటి భయంకర రాక్షసుడితో యింత చిన్నది యెట్లా కాపురం చేయగలదో!" అని ఊహించుకునేది తను. వాళ్ళ దాంపత్యం ఓ వైపున బీభత్స భయానకాలకూ, మరో వైపున క్రోధ కరుణాలకు లక్షణంగా వుంటుందనీ, అది చూచేవాళ్ళకు హాస్యంగా కన్పిస్తుందనీ తను అనుకున్నది. అయితే, అటువంటిదేమీ జరుగలేదు. అట్లు బీభత్స భయానకాలూ — ఇటు హాస్య కరుణాలూ కాకుండా, మధ్యే మార్గంలో, శృంగార రస జగత్తులోనే విహరింప సాగారు — సీతి, దాని మగడూనూ! విచిత్రం కాకపోతే — మరేమిటి!

ఇప్పుడు — ముగ్గురు బిడ్డల తల్లి అయ్యాక సీతే తన మగని కంటే బలవంతురాలుగా కనిపిస్తోంది. సీతి, రజని కంటె, కనీసం అయిదారేళ్ళు పెద్దదానిలా తయారైంది. సీతి దున్నపోతులా కష్టపడుతుంది. ఎప్పుడు చూచినా హుషారుగా ఆడుతూ, పాడుతూ, నవ్వుతూ, గెంతుతూ, కాలం గడిపేస్తుంది.

తిరిగి వీధివైపు చూచింది రజని.

ఛా! వెధవ కుక్కలు! భగవంతుడు వాటి నలా ఎందుకు సృష్టించాడో మరి!

రజని కిటికీ తలుపులు మూసిందో, లేదో, అప్పుడే వీధిలో 'గణగణ' మని సైకిల్ బెల్ మోగింది. మహీధర్ అయి వుంటాడు. కిటికీ తిరిగి తెరచింది. రైట్! తను సాధారణంగా పొరపడదు! వచ్చినవాడు (ఫల్గుణుడు కాదు!) మహీధరుడే! తన మేనత్త — కొడుకు! తన బాల్య స్నేహితుడు! తన స్వప్నాలలో, ఊహాల్లో, గాలి మేడల్లో-ప్రియుడు! కథానాయకుడు!

తిరిగి రజని శరీరం గగుర్పాటు చెందింది.

సైకిల్ ప్రహరీ గోడకు చేరవైచి, "బృందావన మది అందరిదీ-గోవిందుడు అందరివాడేలే!" ఈలపాట పాడుతూ గబగబా నడిచి మెట్లెక్కి, మీది అంతస్థుకు పోబోతూ, కిటికీ దగ్గర కూర్చున్న రజనిని చూసి, "హలో! మామయ్య వున్నాడా?" అని ప్రశ్నిస్తూ ఆగిపోయాడు మహీధర్.

"లేరు బావా! బెజవాడ వెళ్ళారు!" అని రజని సమాధానం చెప్పగానే, "ఎప్పుడొస్తాడు?" అని ప్రశ్నించి, "రేపు" అని సమాధానం అందుకున్నాడు.

తిరిగి, "రాగిణి లేదా?" అని ప్రశ్నించి, సమాధానం రాకముందే, గొంతు పెద్దది చేసి, "రాగిణీ?" అని పిలిచాడు. రెండవ అంతస్థు మీద నుండి "ఓయస్! కమిన్!" అని ఆహ్వానం రాగానే, రజని వైపు చూసి అదోలా నవ్వి, ఏక ఊపున 'టక—టక' మెట్లెక్కి రెండో అంతస్థు చేరుకున్నాడు మహీధర్.

రజని ముఖం మరోసారి ఎరుపెక్కింది. అయితే, ఈసారి సిగ్గుతోనూ, ప్రేమతోనూ కాదు. ఈర్ష్యతో క్రోధంతో.

ఊహాలోకాల్లో ఊగులాడిపోతోంది రజని.

తనకు ఊహ తెలిసిన నాటి నుండి బావనే ప్రేమించింది. పసి తనంలో వాళ్ళిద్దరూ ఒక కంచాన తిని, మంచాన పడుకునేవాళ్ళు. ఎబ్బే! మహీధర్ అంత ఒడ్డూ, పొడవూ ఉన్నట్టు కనిపిస్తాడేకాని — నిజానికి తన కంటే రెండేళ్ళే పెద్ద.



"హల్లో మామయ్య ఉన్నాడా?" ప్రశ్నించి ఆగిపోయాడు మహీధర్

అమ్మ బ్రతికి వున్నప్పుడు తను మరీ చిన్నది కాదు. ఆమెకు పన్నెండేళ్ళ వయస్సులో అమ్మ పోయింది. "రజనీ, మహీధర్ ఈడూ జోడుగా వున్నారు. ఎట్లాగయినా వాళ్ళను దంపతులుగా చెయ్యాలి" అని అమ్మ ఎన్నోసార్లు అన్నది. తన బంధువులు కూడా, అమ్మతో "వాళ్ళను వేరు చెయ్యకండమ్మా! ఇద్దరూ ఈడూ జోడూగా వున్నారు. సుఖంగా కాపురం చేసుకుంటారు!" అనేవాళ్ళు.

అదే ఉద్దేశ్యం తన తండ్రి కూడా కలిగింది. తన తండ్రి మున్సిపల్ కాంట్రాక్టులూ డిస్ట్రిక్టు బోర్డు కాంట్రాక్టులూ సేకరించి, ఓ లక్షారూపాయల వరకూ చర స్థిరాస్తులు గడించాడు. ఇంత ఆస్తికీ తనూ తన చెల్లెలు రాగిణీ — భాగస్వాములు! కాదు, భాగస్వామినులు!

మహీధర్ అందమైనవాడు. సన్నగా, పొడవుగా, తెల్లగా వుంటాడు. ఎప్పుడూ తెల్లని షర్టులూ, తెల్లని షరాయిలే వేసుకుంటాడు. బంగారు ఫ్రేమ్ కళ్ళద్దాలు. హైరోడ్డు క్రాఫ్! చిన్న ముక్కు! అంతకంటే చిన్నదైన నోరు! మరీ అంత పెద్దవీ, అంత చిన్నవీ కాని కళ్ళు. ఆ కళ్ళు! నాటి నుండీ ప్రసరించే చూపులు—ఎంత మంది స్త్రీల హృదయాల్లో తపన సుడిగుండాలు సృష్టించాయో—రజనికి కూడా తెలుసు! కాలేజీ విద్యార్థినులెంత మంది ఆ చూపులకు బందీలై తెగించి, స్త్రీ సహజమైన లజ్జాభిమానాలను కూడా విడిచి, ప్రేమ లేఖలు స్వహస్తం రాశారో రజనికి తెలియని సంగతి కాదు! మహీధర్ చలించలేదు.

అతని తల్లిదండ్రులు — అనగా రజని మేనత్త, మేనమామలు — గోపన్నపాలెంలో వున్నారు. వాళ్ళు అంతగా 'గొప్పవాళ్ళు' కాకపోయినా, దైనికావసరాలకు లోటుపాటులు లేని సంసారం వాళ్ళది. ఓ పది ఎకరాల మాగాణి వుంది. కొంచెం మెరక పొలం కూడా వుంది. నలభై కాళ్ళ పశువు లున్నయ్. పల్లెటూరు కనుక కూరా, నారా, చిన్న వస్తువూ, పెద్ద వస్తువూ — అన్నీ డబ్బిచ్చే కొనుక్కోవాలన్న నిబంధన లేదు.

రజని మహీధరుణ్ణి ప్రేమించటంలో హృదయ దఘ్నంగా ప్రేమించింది. అందులో రహస్య మేమీ లేదు. రహస్యంగా వుంచాల్సిన అగత్యమూ తనకు లేదు. ఈ విషయం 'నాన్నగారికి' కూడా తెలుసు. ఈనాడు కాకపోతే, రేపయినా తను బావనే పెళ్ళాడుతుంది కదా! ఇక దాపరిక మెందుకు?

అయితే — మహీధర్ ప్రకృతి కొంత ఉద్రిక్తమైన స్వభావం కలది. అతని రక్తనాళాల్లో, అందులో ప్రవహించే ఉష్ణ రక్తమూ — ప్రతి స్వల్ప సన్నివేశానికీ వుడుకెత్తి ఉప్పొంగిపోతవి. అతడు విజయవాడ దగ్గర కొండల్ని చీల్చి, దుమికి, ఎగిరి గంతులు వేస్తూ, త్రుళ్ళిపడే కృష్ణానది.


తను — రజని — రాజమండ్రి దగ్గర వేగం పూర్తిగా తగ్గించుకుని, నిర్లిప్తతతో, నీరసంగా, నీరవంగా, సాగరాభిముఖంగా తల వంచుక నడిచే గోదావరి! రెంటికీ ఒకటే గమ్యం! సాగరలీనం! నడకలోనే యీ విభేదాలు!

అయితే, ఈ విషయం తనకు ఆరు నెలల క్రిందట మాత్రమే తెలిసింది. నాటి దృశ్యం తనను పీడ కలలా వెన్నాడుతూనే వుంది.

అప్పుడు—

తన తండ్రిగారు ఏవో అవసరమైన పనిముట్లు కొనేందుకు విజయవాడ వెళ్ళారు. అప్పటివరకూ మహీధర్ దృష్టులు రాగిణిమీద కేంద్రీకరించబడ లేదు. రజని తన అనురాగవతి!

నాటి సాయంత్రం ఇద్దరూ కలిసి ఏలూరు మున్సిపల్ వాటర్‌వర్క్స్ వెనుక గుట్టమీదకు



జలక్రీడ

—ఫొటో: శ్రీ ఎ. వి. రామమూర్తి.

షికారు పోయారు. దూరంగా కనిపించే వరి కుప్పలూ, పశ్చిమంగా పట్నాలలో అస్తమిస్తోన్న సూర్యబింబ రక్తచ్ఛాయలూ చూస్తూ, ఏదో లోకాభిరామాయణం — తమ కాలేజీ ముచ్చటలు వగైరా — మాట్లాడుకుంటుండగానే చీకటి పడ్డది.

తిన్నగా లేచి కృష్ణ కాలువ ఒడ్డున రోడ్డు మీద నడుస్తోండగా మహీధర్ మనస్సులో మన్మథుడు విల్లెక్కు పెట్టాడు. రజనికి బాగా దగ్గరగా నడుస్తూ అతడు ఆమె సన్నని నడుంమీద చేయివేసి, తనకు దగ్గరగా తీసుకుంటూ, తొట్రుపడుతూన్న మధురమైన స్వరంతో 'అస్తినాస్తి విచికిత్సాహేతు శాతోదరీ!' అని సంబోధించాడు.

పురుష హస్తాన్ని పురుగును విదిల్చినట్టుగా త్రోసి, దూర దూరంగా నడవసాగింది రజని.

"కోపం వచ్చిందా?"

"లేదు."

"ఒక్క మాట అడుగుతాను. కోప్పడవు కద!"

"నే నెన్నడూ నీ మీద కోపం చూపలేదు!"

"ఇంతవరకూ ఓ వ్యక్తి మీద మనకు కోపం రానంతమాత్రాన — ఇక ముందు కూడా రాదని సిద్ధాంతమా?"

"ఈ డొంకతిరుగుడు మాటలు నాకు రుచించటం లేదు. మనస్సులో వున్నది అడుగు!"

"సరే! ఊఁ!... నే నంటే నీకు ఇష్టమేనా?"

"ఊఁ!"

"నన్ను పెళ్లాడ్డానికి ఏమైనా అభ్యంతరమా?"

"లేదని నీ కిప్పుడా తెలుసు!" అంతలోనే ఆమె ఏదో ఆవేశంతో చలించిపోయింది. "ఆడదాన్ని బావా! నీ మనసులో వున్న ఉద్రేకాలను నువ్వు బహిరంగ పరచి నట్టుగా నేను చెప్పలేను."

"అయితే, దూర దూరంగా నడుస్తున్నావేం?"

"ఇది నడి రోడ్డు కనుక! ఏకాంతం దొరలనూ, దొరసాన్నమూ కాదు కనుక!"

" ఓ! అదా సంగతి! నేనే పొరపడ్డానన్న మాట! నిజమే! మామయ్య ఊళ్లో లేడు కదూ!"

"ఉహూఁ!"

"ఇవాళ రాత్రికి మీ యింటికి రానా?"

"రా! నా చేతితో వడ్డిస్తాను!"

"థ్యాంక్స్!" ఆ తర్వాత—"

"ఏవిటీ?"

"అదే! ఆ తర్వాత—"

"ను వ్వేం చెబుతున్నావో నాకు బొత్తిగా తెలియటం లేదు బావా!"

"ఊఁ! తెలుసు! తెలిసి కూడా తెలీనట్టు నటించడం మీ ఆడవాళ్లకు ఉగ్గుపాలతో తెచ్చుకున్న విద్య!" అని మన్మథుడు సాక్షాత్కరించినట్టుగా మందహాసం చేశాడు సుందరాంగుడు.

సుందరి సిగ్గుతో — కాదు! — జుగుప్సతో కుంచుకుపోయింది.

తన బావతోపాటుగా, తనను తనే అసహ్యించుకుంది. ఆమె స్వరం గాద్గదికమైంది.

"తొందర కూడదు బావా! నిన్ను తప్ప మరో నర మానవుణ్ణి నేను కన్నెత్తి చూడబోవ్వా నబోను. ఆ సంగతి నీకూ తెలుసు. నీకు పూర్వ జన్మల్లో రాబోయే జన్మల్లో విశ్వాసం లేదు. నా కుంది. ప్రతి జన్మలోనూ మన మిద్దరమే దంపతులుగా వుండాలని — నేను నిత్యమూ వేయి దేవుళ్లకు మొక్కుతూన్నాను."

"తెలుస్తూనే వుందిగా! ఆ టక్స్ ఒకరికే ప్రేమ చేతల్లో ఒలకదేం?" కఠినంగానే మాట్లాడాడు కథానాయకుడు.

"ఏ విషయంలోనూ తొందర, దుడుకుతనమూ కూడదు బావా! అలంభశూరత్వం ఎన్నటికీ శ్రేయస్కరం కాదు. మనిషి అనేవాడు పరిస్థితులకు తల ఒగ్గి నడవాలి!"

"పరిస్థితులు యింతకంటె అనుకూలంగా వెప్పుడుంటాయో నాకు బోధపడటం లేదు. ఇప్పుడు మీ నాన్న లేడు. మరో రెండు రోజులకు కాని రాడు!"

"ఊఁ! అయితే!"

"నే నిక్కడే వుండిపోతాను రాత్రికి! ఆడిట్లో నాలు రాత్రులు సరిగా నిద్రపట్టదు. కలత నిద్ర పీడ కలలు! నా గుండెల్ని పట్టి పిండేసే కలలు! నువ్వులా నన్ను కదలడలావ్!"

"అందుకే నీకు పెళ్లెందుకూ? మనస్సుతో పాటు శరీరంకూడ అర్పించబడ్డాక ఇక పెళ్లాట్టంలో వుండే అందం వెట్లాంటిది? ఉహూం! అసహ్యంగా వుంది నీ ఆలోచన! నాకా ఆలోచించి చూడాలని లేదు!"

"ఫీ! స్త్రీత్వం లేదు!" అని లిర్చాగా, అతి ఏదో, ఒక రోజు చేయనున్నాడు మహీధర్.

"అయ్యో! కొత్త దనాన్ని!" అనుకుంది. అతి సెంటగా యుండి" చేరుకున్న రజని.


ఆ తర్వాత కొద్ది రోజులు తనకు మహీధర్ కనిపించలేదు. క్యాంప్ ఒకటి రెండుసార్లు పలుకరించాలని ఆమె ప్రయత్నించిందే కాని — అతను ఆ అవకాశం కావాలనే ఇవ్వలేదు. బయట ఎక్కడన్నా కని పించినప్పటికీ ముఖం చాటు చేసేవాడు.

మహీధర్ తనమీద కోపంగా వున్నాడని తెలుసు కోవటానికి రజనికి ఎక్కువ కాలం పట్టలేదు. అయినా, తనేం చెయ్యగలదు? అతనిది అకారణమైన కోపం. న్యాయాన్యాయాలు ఆలోచించని కోపం! ఆ కోపం తగ్గేంతవరకు ఓపిక పట్టటం గాని — ఒకరు ఆర్పనూ లేరు! ఓర్చనూ లేరు! రజని నిస్సహాయ స్థితిలోనే వుంది!

నిజంగా తను చేసిన తప్పేమీ లేదు. 'మనం ఒక సభ్య సంఘంలో వుంటున్నాం కనుక, తదాచారాలకూ, సంప్రదాయాలకూ సాధ్యమైనంత వరకూ కట్టుపడి వుండాలి!' — అంటుంది రజని.

మహీధర్ అలా సరిగా ఏ విషయంలోకీ పోడు! అందుకే అతడు ప్రతి విషయాన్నీ తేలిగ్గా కొట్టి పారవేయగలడు! నీతీ నియమమూ మొదలైనవి ఎన్నడూ పాటించడు. అతనికి ఈ ఆచారాలూ, సంప్రదాయాలూ, పూర్వ జన్మలూ మొదలైన వాటిలో విశ్వాసం లేకపోయినప్పటికీ — నైతికపు విలువలకు మాత్రం కాస్తో అర్థం లభించింది!

అతను రజనిని ప్రేమించాడు. ఆమె ప్రవర్తనను బట్టి, వారిద్దరూ పెళ్లి కూడా ఆమె తనను ప్రేమిస్తోంది. పెళ్లి కి — తన చూపు మేరలో — ఏ విధమైన అడ్డంకీ కన్పించదు. అట్టి పరిస్థితిలో — ఆమె — తనకు కాబోయే భర్తతో 'చనువుగా' వుండటానికి ఏ విధంగా వివాహానికి ముందు ఓ విధంగా వివాహానంతరం మరో విధంగా ఎందుకు ప్రవర్తించాలి? అలా సరాలు చీల్చి, ఉరుకులూ పరుగులూ పెట్టే వుష్ణ రక్తం రజని రక్త నాళాలో ప్రవహించటం లేదా? తను మూర్ఖురాలా? అవివేకవతా? లేక నిక్కచ్చి యువతి. విశేషించి — విద్యావతి! హావ్‌లాక్ ఎలిస్ మొదలు ఫ్రాయిడ్ వరకూ — సెక్సు మీద రాయబడ్డ ఎన్నో పుస్తకాలనో చదివిన రజని — తన లోని ఉద్రేకాన్ని తొలిగా 'రెస్పాన్స్' చూపకపోవటం— ఘోరం! ఉహూఁ! రజని మహీధర్‌ను ఆట బొమ్మగా భావిస్తోంది.... ఫీ మహీధర మనసులోని మమతలూ, మగతలూ!



హాలక్రీడ —ఫొటో. శ్రీ ఎ. వి రామమూర్తి.

కోపః పాపస్య కారణమ్! రజనిమీద కోపగించి, పగబట్టిన మహీధర్ — రజనిని ఏడ్పించటానికే నిశ్చయించు కున్నాడు. పగ తీర్చుకోవాలి! కిమ్ కర్తవ్యమ్!

ఆలోచించాడు కణతలు వేడెక్కి పగిలే వరకూ ఆలోచించాడు. ఆలోచించి, ఆలోచించి ఓ విషమ భయంకర — నిర్ణయానికి వచ్చాడు! ఊఁ! అంతే! అప్పుడుగాని రోగం కుదరదు!

ఆ తర్వాత — ఏతన్నిర్ణయ పర్యవసానంగా — అతడు తన దృష్టిని రాగిణి మీద కేంద్రీకరించాడు. వాంఛా చాపల్యంతో కాదు! పగ తీర్చుకునేందుకు!

రాగిణి రజని కంటే అందంగా వుంటుందా? వుంటుంది. వుండదు. అందానికి, ప్రేమకూ ఏమైనా సంబంధం వుందా? వున్నదనే అనుకుందాం. ఈ అందం శాశ్వతమైనదా?

ఈ తనువే శాశ్వతమైనది కానప్పుడు— యౌవన్ని ఆధారంగా చేసుకుని — ఈ జీవితంలో క్షణకాలం మెరసి, అంతలోనే అదృశ్యమైపోయే యౌవనం శాశ్వతమైన దెట్లా అవుతుంది?

అందం ఎటువంటిది? అసలు — అందం ఎందులో వున్నది? చూచేవారి కళ్లలోనా? చూడ బడ్డ పదార్థంలోనా? ఒకే వస్తువు ఒకరికి సుందరంగా కనుపించి, మరొకరికి అసుందరంగా ఎందుకు కనిపిస్తుంది? అంచేత, అందమనేది, చాలావరకు చూచే వారి మనస్తత్వం మీదనే ఆధారపడి వుంటుంది.

మహీధర్ రజనిమీద కోపమూ, పగా కలిగి వున్న సంగతి రాగిణికి తెలీదు. అతడు రజనికి ఎంత దగ్గర చుట్టమో — తనకూ అంత దగ్గరవాడే! అనగా — మేనత్త కొడుకు!

అంచేత మహీధర్ తన వద్దకు తరచు రాకపోకలు సాగించటంలోని అంతర్యాన్ని కనుక్కోలేకపోయింది రాగిణి.

మహీధర్, రాగిణి తన ఎదురుగానే పరాచికా లాడు కోవటం చూచి సహించలేకపోయేది రజని. ఆమె మనస్సు కళుక్కు మనేది. అది ఈర్ష్య! కానప్పుడు

అందులో తప్పేమీ లేదు! తాను చాలా ప్రేమించింది. ఈ లోపున 'కారణాంతరాలవేత' పెంపొత్తులు విన్నమిస్తే తను చెప్పలేదు కాని—తను దాసిన పెళ్ళి చూస్తుంది. అటువంటి వాళ్ళ గురించి ఉపేక్షించి, తన ఎదురుగానే తన పెళ్ళి జరిపిస్తే చూసిన ఏ ఆడది ఓర్చుకోగలదు?

ఆలోచన్ల ప్రయోగాను కలిపిన వియిక్ ప్రెంటి—

గోడ గడియారం వైపు చూచింది రజని. ఐదూ ముప్పావు అయింది. మహీధర్ వచ్చి పావు గంట దాటి ఉంటుంది. మీది అంతస్తునుండి అతనూ, రాగిణీ ఆగి ఆగి నవ్వుతున్నారు. పదునైన బాణ్రగాలకు విషం పూసి గుండెల్లో గ్రుచ్చినప్పటి బాధ అనుభవిస్తోంది—ఆ నవ్వులు విని ఓర్చుకోలేక పోతున్న రజని.

ఆమె అప్రయత్నంగానే లేచింది. నిశ్శబ్దంగా నడిచి, మెట్లెక్కి తుది మెట్టుమీద ఆగిపోయింది. తన గదిలో అద్దం ముందు నిల్చుని జడ వేసుకుంటోంది రాగిణి. ఆ జడను పుచ్చుకొని లాగాడు నవ్వుతూ మహీధర్. వాళ్ళామెకు కనిపిస్తారే గాని ఆమె వాళ్ళకు కనిపించదు.

తిరిగి రజని గుండెల్లో ఏదో వాడి అయిన ఆయుధం దూసుకుపోయింది.

అబ్బా! బాధ!

ముఖానికి స్నో రాసుకుంటూ "కేసరిలోనా?" అని ప్రశ్నించిన రాగిణికి, "జీ హుజూర్!" అని సమాధానమిచ్చాడు మహీధర్.

"ఏం పిక్చరన్నావు?"

"ఇద్దరు పెళ్ళాలు!"

"ఓ! 'ముగ్గురు కొడుకు లేమో' అనుకున్నాను! మంచి పేర్లే" కిలారు మన్నది రాగిణి.

"'ఐదుగురు భర్త' అంటే మరీ బాగుంటుంది! ఏం?"

"ఛీ! ఏమి టా తప్పుడు కూతలు!" రాగిణి నాలుక బాగా చురుకైనదీ, వాడి కలదీను.

"తప్పుడు కూతలు కాదు!" "ద్రౌపదీ స్వయంవరం" పిక్చరైజు చేసి, దానికి 'ఐదుగురు భర్త' లని పేరుపెడితే—ఇహ ఆ ప్రొడ్యూసరు కనకాభిషేకం జరిపించుకున్నాడన్నమాటే! అన్నట్లు—సెన్సార్ వాళ్ళు అట్లాంటిపేర్లు ఒప్పుకోరనుకుంటా!"

"ఓ! అదా!" నవ్వింది రాగిణి. మహీధర్ నవ్వాడు.

ఓ నిమిషం నిశ్శబ్దం.

"అక్కా వస్తోందా?" రాగిణి ప్రశ్న.

"ఏమన్నడుగుతావేం? బాధనుకుంటూ నీరసంగా ఉన్నట్లుంది!"

అబ్బా! బాధ!

తను—రజని— నీరసంగా ఉందా? అబ్బా అని ఎవరితో చెప్పింది! ఛీ! ఈ మగజాతి!

ఇహ అక్కడ నిలవలేక పోయింది రజని. వెనక్కి తిరిగి తొందరగా మెట్లు దిగటంతో శబ్దమైంది.

"ఎవరది?" అని మీదినుండి ప్రశ్నించిన రాగిణికి సమాధానం రాలేదు. ఆమె తలుపు దగ్గరకు వచ్చి చూచింది. మెట్లు దిగి పోతోన్న తన—అక్కా!

"ఏం అక్కా! ఇంతవరకూ వచ్చి, లోపలకు రాకుండానే వెళ్ళి పోతున్నావేం?"

"వంటల్లో నీరసంగా వున్నట్లుంది. వెళ్ళా. సినిమాకు వెళ్ళుతున్నావట్లే ఉంది. జాగ్రత్తగా రా! ప్రపంచం మునపటిలా లేదు! మనుష్యులూ మనసులూ మారిపోతున్నారు."

నవ్వింది—స్వచ్ఛమైన రాగిణి "ప్రపంచం మారితే దక్కా! అంత త్వరగా మారదు మాదాను! మనుషులే మారేది!"

"నేను చెప్పేది అదే! నేనో విధంగా చెప్పాను. నువ్వు మరో విధంగా అన్నావు. భాషలోనే ఈ భేదాలు కాని, ఇద్దరి భావాలూ ఒకటే!" నవ్వుకాని నవ్వు నవ్వి తన గదిలోకి పోయింది రజని.

రాగిణి ఓ క్షణం మాత్రం బిత్తర పోయింది. 'అక్క' మనసులో ఏదో బాధ గూడు కట్టుకున్నట్లుంది. ఔను! ఇప్పుడిప్పుడే తనకు తెలుస్తోంది. అక్క ఎంచేతనో బాధ పడుతోంది. నాలుగైదు నెలలుగా నీరసించి పోతోంది. మునుపటి ఉత్సాహమూ, ఉద్వేగమూ అక్కలో కనిపించటం లేదు.

కారణ మేమై ఉంటుంది?

రజనీ, రాగిణీ మాట్లాడుకున్న మాటలు మహీధర్ విన్నాడు. రజని మాటల్లో కొట్టవచ్చినట్లు ధ్వనించే బాధ తను గుర్తించక పోలేదు. హృదయము లేని, అథవా, హృదయ మార్దవత పొత్తిగా లేని, రజని ఆ మాత్రం మానసిక ఆందోళనకు గురి కావటం ఉచితమే అనుకున్నాడు.

రజని తిరిగి తన గదిలో కిటికీ దగ్గర కూర్చుంది.

తొందరగా—కొంచెం తగలపడుతున్నట్లు—మెట్లు దిగారు రాగిణీ మహీధర్లు. గదిలో కిటికీ దగ్గర దీనంగా కూర్చున్న రజనిని చూచి ఇద్దరూ ఆగిపోయారు.

"వెళ్ళొస్తా అక్కా! అట్లా ఉంటున్నావేం? నీ మనస్సును ఏదో సమస్య చికాకు పర్చి బాధిస్తోంది. అదేదో రాత్రికి నాతో చెప్పితీరాలి!" అన్నది రాగిణి. రజని శూన్య దృష్టులు ప్రసరించింది. మహీధర్ ఏదో మాట్లాడబోయాడు గాని, అతని కంఠం పర్మిట్ చెయ్యలేదు.


వెళ్ళిపోతున్న ఆ యిద్దరినీ కనబడినంతవరకు నిశ్చలంగా చూచింది రజని.

రాగిణి మహీధర్‌తో కేవలం వినువుగా ఉంటోందా? లేకపోతే—'మరో' విధమైన మమకారం పెట్టుకుందా? ఆమె మరీ చిన్నపిల్ల కాదు. తనకంటే రెండేళ్ళే చిన్నది. రాగిణికి తన అక్కమీద గౌరవమూ,

(మిగతా ౬౪ వ పేజీలో)


# 1956 వ సంవత్సరపు శ్రేష్ఠమైన 6 గుండ్ల చేతి తుపాకి

## లైసెన్సు అవసరం లేదు.




ఈ చేతి తుపాకిని పొగడడం నూర్యునికి వెలుతురు నిచ్చేటట్టు ఉండును. ఇది అమెరికాలో తయారై దిగుమతి కాబడినది. దీని విశేష మేమనగా ఒక దఫా 6 గుండ్లను అమర్చగల ఒక గది దీనియందు గలదు. మీటను అదమగానే గది తలుపు తెరుచుకొనిది ఈ 6 గుండ్లు ఒకటి తరువాత మరొకటిగా అతివేగంగా పేలకవచ్చును. దీని బలమైన శబ్దం తుపాకి కాల్పు వారినికూడా భ్రమింపజేయును. మీ ప్రాణాన్ని, ఆస్తిని కాపాడుకొనుటకు ఈ తుపాకిని మించినది వేరొకటియు లేదు. దీని శక్తియు, ధ్వనిశబ్దము అడవిమృగాలను భయపడేటట్లుచేస్తుంది. అసలు రివాల్వర్ తుపాకి వలె వుంటుంది. సైజు 1¾" × 4" ఈ తుపాకులు మావద్దమాత్రమే లభించును.

నెం. 9999. 12 గుండ్లు రు. 6–12–0. స్పెషలు క్వాలిటి 12 గుండ్లు రు. 8–12–0.

తపాలుచార్జి ప్రత్యేకం. చేతి తుపాకి నూనె 1 బుడ్డి 75 సెంట్లు.

విడి గుండ్లు ప్రత్యేకంగా డజను రు. 1–8–0

గమనిక: మీ పేరు, విలాసము ఇంగ్లీషులో వ్రాసి పంపండి.

**AMERICAN TRADING COMPANY, (A.P.W.)**

**NAKODAR (PUNJAB)**

ప్రేమా ఉన్న మాట నిజమే గాని—'తనకు మించిన దానం' అంటూ ఉండదు కదా!

ప్రక్కనే టేబిల్ మీద పడివున్న పుస్తకం ఓ చోట తెరుచుకుంది. రచయిత ఓ గేయం రాస్తూ "అనురూప వయస్కులు సతీ పురుషు లేకాంతమ్మున మసలుట కూడదు! మనసు కురంగము, జలధి తరంగము, పుణ్య పాపముల నసలే చూడదు!..." అంటూ ప్రారంభించాడు. చేతి వ్రేళ్ళు పట్టు తప్పి పుస్తకం జారి టేబిల్ మీద పడిపోయింది.

నిజమేనా? మనసు—అనగా, అనురూపవయస్కులై ఏకాంతంలో ఉన్న సతీ పురుషుల మనస్సు—పుణ్య పాపముల నసలే చూడదా?

ప్రాచీన కవులుకూడా అట్లాగే అన్నారు: "మాత్రా స్వస్రా దుహిత్రావా—న వివిక్తాసనో భవేత్! బలవా నింద్రియ గ్రామో—విద్వాంస మపి కర్షతి!" బలవంతాలైన ఇంద్రియాలు విద్వాంసుల్ని కూడా భ్రమింప జేస్తవి కాబట్టి, ప్రథమ దేవతా స్వరూపిణి అయిన తల్లితోగాని, అత్తగారితోగాని, అఖరుకు కడుపున కన్న కుమార్తెతోకాని—పురుషుడైన వా డెవడూ ఏకాంతంగా ఉండకూడదట! ఘోరం! ఘోరం! ఘోరమూ!

ఒకవేళ రాగిణీ మహీధర్‌లు—తనకు తెలియకుండానే—ఒకరినొకరు ప్రేమించుకున్నారా? అయితే, తన గతేం కాను?

వాళ్ళ పెళ్ళికి తన తండ్రి అంగీకరిస్తాడా? ఎందు కంగీకరించడు? రాగిణి మాత్రం తన కుమార్తె కాదా? తల్లి దండ్రులకు తమ పెద్ద పిల్లల కంటె చిన్న పిల్లల మీదనే ఎక్కువ మమకారం ఉంటుంది. "నేను రాగిణినే పెళ్ళాడుతాను!" అని ఒక వేళ మహీధర్ పట్టుపడితే నాన్నగారు మాత్ర మేం చెయ్యగలరూ? "ఓ" అని తీరతారు.

అబ్బా! బాధ!

బాధామయ జీవిత గాథ!

కాలపురుషుడు నల్ల మందు తిన్నాడేమో—మందకొడిగా నడుస్తోంది గడియారం!

కూని రాగాలు పాడుతూ సీత వచ్చింది. ఈ 'దాసీ' ఎల్లప్పుడూ ఇంత కులాసాగా ఉంటుందేం? దీనికేం ధనమా? ఐశ్వర్యమా? ఏం చూచుకుని ఈ ఆనందం? అసలు ధనానికీ సుఖానికీ ఏం సంబంధం? రజనికి డబ్బు లేదా? "తనను పాతి పెట్టినంత" డబ్బుంది. మరి తన సుఖం ఇలా చట్టు బండలై పోతోందేం? ఊహూ! సుఖానికి ఐశ్వర్యంతోకాని, దారిద్ర్యంతోగాని సంబంధమే లేనట్టుంది! మనస్సే ముఖ్య కారణమై ఉంటుంది.

"మన ఏవ మనుష్యాణామ్ కారణమ్ బంధ మోక్షయోః" అని 'గీత'లో శ్రీ కృష్ణ పరమాత్మ చెప్పనే చెప్పాడు!

"చీకట్లో కూర్చున్నా వేమమ్మా?" అని ప్రశ్నించింది సీత.

"ఎవరే? సేనా?" ఇదేం సమాధానం!

స్విచ్ ఆన్ చేసింది సీత. "అట్లా ఉన్నావేమమ్మా?" ఎంతో ఆప్యాయంగా అడిగింది.

"ఎట్లా ఉన్నానే?"

# అంతర్యుద్ధం

(10 వ పేజీ తరువాయి)

"అదోలా ఉన్నావు. ఈ వయస్సులో ఎందు కొచ్చిన విచారమమ్మా! నేనే మీరున్న స్థితిలో వుంటే టింగురంగా అని తిరిగేదాన్ని!" అన్నది సీత.

సీత మాట్లాడితే చింతకాయ పచ్చడిలాగా—పుల్లగా వున్నప్పటికీ—కమ్మకమ్మగా ఉంటుంది.

"పిచ్చి ముండవే నువ్వు!" పెదవి విరిచి చిరునవ్వు నవ్వి అన్నది రజని. "ఇంతకీ మీదె అదృష్టవంతులు. ఎప్పటి కష్టసుఖాలు అప్పటికే సరి పెట్టుకొని ఆటర్వాత నిర్లిప్తతతో ఊరుకుంటారు. మీరు గతంతో నిమిత్తమూ లేదు. భవిష్యత్తుతో ప్రసక్తిమనూ లేదు. మాకో! అన్నీ కావాలి! పీడలూ! పీడకలలూ...!" బాధగానే మాట్లాడింది రజని.

"ఇటు చూడవమ్మా!" దగ్గరగా ఓ ముక్కాలి పీటమీద కూర్చుంటూ ప్రారంభించింది సీత. దా నికా యింటిలో అంత చనువు. "ప్రపంచంలో బాధ లేనిదెవరికి? ఉన్న బాధల్తో ఒకరు బాధ పడుతుంటే లేని బాధలు తెచ్చి పెట్టుకొని మరొకరు బాధ పడుతుంటారు. ఎక్కడి కక్కడ సరిపెట్టుకోవాలేగాని లయినదానికీ కాని దానికీ, మనస్సు పాడుచేసుకుంటే ఆరోగ్యంకూడా పాడవుతుంది. ఔనుగాని, బావయ్య గారితో పోట్లాడావా? రజనమ్మా!"

"నీకీ అనవసర జోక్యాలెందుకే? పోయి నీ పని చూసుకో?!" అని కసరి కొట్టాలనుకుంది కాని, అన లేకపోయింది రజని. సీత దాసీది అయినప్పటికీ, చిన్నప్పటినుండీ ఆ యింట్లో పెరిగి పెద్దదైంది. దానితో తను ఆటలాడుకునేది చిన్నప్పుడు! 'చిన్నప్పుడు' అనగా మనస్సు క్షత్రియమైన అవధులు ఏర్పరచుకొనని మధుర దశ!

క్లుప్తంగా తనకూ బావకూ జరిగిన 'చిట్టి కయ్యం' సీతతో చెప్పింది రజని.

అంతా విన్నాక ఓ క్షణం మాత్రం మౌనంగా కూర్చుంది సీత.

"ఇటు చూడవమ్మా!" తిరిగి సీత నెమ్మదిగా ఉపక్రమించింది. "నాకు నువ్వెంతో మీ చెల్లెమ్మా అంతే! మీ యిద్దరిలో ఏ ఒక్కరు బాధ పడ్డా నేను చూడలేను. ఊహ తెలిసినప్పటినుండి మీ ఉప్పు తిని పెరిగాను. నువ్వు చేసిన పని కొంతవరకూ ఏమీ బాగా లేదమ్మా! ఈ మగాళ్ళమీద కోపం వస్తే అది మరో విధంగా తీర్చుకోవాలే కాని—వాళ్ళమటుకు వాళ్ళను స్వేచ్ఛగా వదలకూడదు. మాయ మనసు—ఎప్పటి కెలా పరుగెడుతుందో ఎవరు చెప్పగలరు? ఈ మగరాయుళ్ళ నెప్పుడూ ఓ కంట కనిపెడుతూనే ఉండాలి. ఎవరి సంగతో ఎందుకు? "మావోడు" వున్నాడా? నేనంటే పడి చస్తాడు. "నన్ను విడిచి క్షణం వుండలేడని" మీరే అంటారు. ఔనా? అట్లాంటి వాడు కూడా, నేను కొంచెం పని మీద నాల్గు రోజులపాటు పొరుగూరు వెళ్ళివచ్చేసరికి, అతగాడు ఇక్కడ మా పొరుగింటి కామిగాడి మూడో పెళ్ళాంతో జరిపిన అల్లరి ఇంతా అంతా కాదు. చెప్పొచ్చే దేమిటంటే ఈ మగాళ్ళ నెప్పుడూ ఒంటరిగా వదల కూడదు. నువ్విట్లాగే మీ బావగారిని వదిలావో ఇక అతగాడు నీకు దక్కకుండా పోతాడు."

"నిజమేనే!" అని స్వగతాన్ని అప్రయత్నంగా ప్రకాశపరచింది రజని.

"లే అమ్మా! ఎనిమిదైంది. ఇంత భోంచేసి హాయిగా, నిర్విచారంగా నిద్రపో! వంటావిడతో వడ్డించమని చెబుతాను!" అంటూ వంటగది వైపు వెళ్ళింది సీత.

నాటి రాత్రి రజనికి అన్నం సహించలేదు. అంతా ధర్మం కనక ఇష్టంలేక పోయినప్పటికీ ఇన్ని మజ్జిగ నీళ్ళు పోసుకుని ఎంగిలి పడిలేచింది.

తిరిగి తన పడక గదిలోకి వెళ్ళింది.

ఊహూ! లాభం లేదు. మహీధర్‌ను దూరంగా ఉంచకూడదు. ఈ సరికే పరిస్థితి చాలా ప్రమాదకరమై ఉండొచ్చు. ఆ తర్వాత విచారించి కూడా ప్రయోజనం ఉండదు.

భాద్రపదం. బైట చిన్న తుప్పర ప్రారంభమైంది. చల్లని గాలి ఆనాటి రాత్రి తన బావ చేతి వ్రేళ్ళ కొనలు మెత్తె,హాయిగా తనను వచ్చి, తాకి, పరామర్శిస్తోంది. తన తల్లే బ్రతికి వుంటే ఈ 'విచార సమయంలో' ఆమె కూడా తన తలను ఇంత చల్లగా, ఇంకొంచెం ఎక్కువ చల్లగా తాకి ఓదార్చి వుండేది. తల్లి లేని బ్రతుకు ఏం బ్రతుకు?

తొమ్మిదిన్నర అయింది. తొమ్మిదింటికే ఆట విడిచివుంటారు. రాగిణి ఇంకా రాలేదు. పిక్చర్ పెద్దదేమో? ఏమేమో కల్పించుకుని మరింత బాధపడి, గగ్గోలు పడసాగింది రజని.

పది కావస్తోంది. మొదటి ఆటకు వెళ్ళినవాళ్ళు అరగంట క్రితమే ఇళ్ళకు పోతాండటం—త్రోవను పోయే మనుషుల మాట విని పోల్చుకుంది.

ముస్తీగా ముస్తాబై, రెయిన్‌కోట్ కప్పుకుని, చేత టార్చిలైట్ పుచ్చుకుని, సింహద్వారం దాటుతుండగా సీత కనిపించింది.

"బావగారి లాడ్జికా?" రజనమ్మా!" ఊఁ"

"తొందర పడకమ్మా నాకు తెలుసు నువ్వు గంగి గోవు వంటి దానివి!" అని స్వచ్ఛమైన మందహాసం చేసింది సీత. అదోలా నవ్వి బయటకు నడిచింది రజని.

త్వరత్వరగా రోడ్డు మీదకుపోయి, త్రోవను పోయే రిక్షా బేరమాడి, పవర్ పేటలో వున్న మహీధర్ లాడ్జికి చేరుకునేసరికి, రజని చేతి గడియారం పది గంటల పది నిమిషాలు చూపింది.

గది లోపలనుండి మాటలు వినిపిస్తున్నవి. తలుపులు మూసి వున్నప్పటికీ, తలుపులకు చెవులు ఆన్చి, ఏకాగ్రతతో వింటోంది రజని.

"అదీ కథ!" అన్నాడు మహీధర్ ఏదో కథని ముగించిన ధోరణిలో.

ఓ క్షణం సేపు నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ రాగిణి మాట్లాడింది. "నన్నడిగితే నువ్వు చేసిన పని ఏమీ బాగాలేదని అంటాను. అక్కయ్య వాదన నా మటుకు సబబుగానే ఉంది!"

మహీధర్ నవ్వాడు. ఆ నవ్వులోని భావం అనుమానమో, అవహేళనమో అతనికే తెలియాలి. "మొత్తానికి నువ్వూ ఆ అక్కకు తగ్గ చెల్లెలివే అనిపించుకున్నావ్! నా ప్రశ్నకు సమాధానం రాలేదు. నేను రజన్ని ప్రేమించాను. తనూ నన్ను ప్రేమించావంటుంది. ఇప్పుడు నువ్వూ ఆ మాటే అంటున్నావ్. పోగా—తనుచూపు మేరలో మా పెళ్ళికి ఏ విధమైన ఆటంకమూ లేదు. ఔనా? అట్లాంటప్పుడు తను నాతో ఇప్పటినుండే ఎందుకు 'క్లోజ్'గా ఉండకూడదు.

"ఆ ప్రశ్నకు అక్క సమాధానం ఇప్పనే ఇచ్చింది కదూ?"

"ఇచ్చింది! అంచేతనే ఇన్నాళ్ళుగా తను ఏడుస్తోంది.! పకపకమని నవ్వాడు మహీధర్.

"అక్క ఏడుపు నీ కంత ఆనందం కలిగిస్తోందన్నమాట!"

"ముమ్మాటికీ! నన్నంత చులకనగా చూచిన ఆడదాన్ని ఇంకా ఏడిపిస్తాను."

తిరిగి ఓ క్షణం నిశ్శబ్దం. "ఇక నన్ను వెళ్ళనీ" ఇది రాగిణి స్వరం.

"ఆగాలి మరో గంట సేపన్నా ఉంటేనే గాని వెళ్ళటానికి వీల్లేదు!"

ఈ మాట వెంబడినే పిడుగు పడ్డట్టుగా విద్యుద్వేగంతో ప్రశ్నించింది రాగిణి: "నీ ఉద్దేశం?"

'స్పష్టంగా తెలుస్తూనే ఉంది. రజనిని ఏడ్పించటం'

"ఈ ఉద్దేశంతోనే ఇన్నాళ్ళుగా నాతో ఇంత చనువుగా ఉంటున్నావన్నమాట!" అని రాగిణి ప్రశ్నించినప్పుడు ఆమె మనస్సు స్వచ్ఛంగానే, నిర్వికారంగానే ఉంది!

మహీధర్ తక్షణం జవాబివ్వలేదు.

"వెళ్ళనీ, బావా! అక్క నా మీద నిష్కారణంగా అనుమానపడుతుంది.!"

"నేను కోరేది అదే!" మహీధర్ మందహాసం చేశాడు.

గంటలు మ్రోగినట్లుగా ఉపన్యాసానికి ఉపక్రమించింది రాగిణి: "నీ పగ మరో మూడవ వ్యక్తి మీద తీర్చుకొనేందుకు—నన్ను ఆయుధంగా ఉపయోగించుకుంటావా? ఇది నీచత్వం కాదా? నీ విషయమే నువ్వు ఆలోచించుకున్నావు కాని—ఇంటల నా సంగతి ఎన్నడన్నా ఆలోచించావా? నువ్వు నా మీద దురభిప్రాయం కలిగివున్నావని నే ననను! ఓ వేళ నీ మనస్సులో అటువంటి దురభిప్రాయం వున్నప్పటికీ అందువల్ల నాకు కలిగే నష్టమూ లేదు. కాని లోకానికి ఈ సంగతి ఎట్లా తెలుస్తుంది? ఇంత సేపు, ఈ రాత్రిపూట, బయట చీకటులు కమ్ముతుండగా, నీ గాడ్జిలో నీతో ఒంటరిగా వున్నాననే సంగతి తెలిసే ఈ లోకాన్ని భుజస్కంధాలమీద మోసుకు తిరిగే మనుషులు ఎటువంటి వ్యాఖ్యలు చేసి ప్రచారం చేస్తారో, నీకు మాత్రం తెలీదా? దొంగను దొంగా నిందిస్తేనే వాడు ఊరుకోడు! ఏ పాపమూ ఎరుగని వాణ్ణి పుచ్చుకొని "నువ్వు దొంగవు! నువ్వు బందిపోటువు!" అని నలుగురిలోనూ అల్లరి పెడితే వాడెంత బాధపడతాడో ఆలోచించు. నీకేం? మగాడివి! ఆడదాన్ని పెళ్ళీ, పెటాకులూ చేసుకుని ఒకింటికి పోవలసినదాన్ని! వెళ్ళనీ, నన్ను!"

మహీధర్ తిరిగి నవ్వాడు.

"నే నందంగా ఉంటానా?" అని అతడు ప్రశ్నించినప్పుడు—అతడు రాగిణిని పరీక్షిస్తున్నాడో, లేక, ఆమె ప్రణయం కోరి నిరీక్షిస్తున్నాడో అతనికే తెలియాలి.

రాగిణి మాత్రం పెడసరంగానే జవాబిచ్చింది: "నీ కంటే అందమైన వాళ్ళూ, నీ కంటే అనాకారులైన వాళ్ళూ కొన్ని కోట్ల జనాభా ఉన్నారు— ఈ భారత దేశంలో."

"నా కంటె అందమైన వాడు నీకు దొరుకుతాడనే నీ ఉద్దేశ్యమా?"

"నేను చేసుకోబోయేది నా కంటె అందమైన వాణ్ణి కాదు. నాకు నచ్చిన వాణ్ణి! నేను కాని, అక్క కాని కోరేది మనస్సు! అందం కాదు, నవ మన్మథా వెళ్ళనీ!"

"నేను రజనిని పెళ్ళాడను! అప్పుడు... నన్ను పెళ్ళాట్టం నీకు ఇష్టమేనా?"

"ఈ ప్రశ్న ఇదివరలో అడిగి ఉంటే ఏమని సమాధాన మిచ్చి ఉండేదాన్నో ఇప్పుడు చెప్పలేను కాని, ఇప్పుడు మాత్రం నీ మనస్తత్వం తెలుసుకున్న తర్వాత, మరోలా భావించకు, నీ మొహం చూట్టానికి కూడా వెగటు పుడుతోంది! నువ్వు నేను పెళ్ళాట్టం ఉభయత్రా అరిష్టమే!"

"అయితే, ఇహ వెళ్ళటానికి నా అభ్యంతరం లేదు."

"వెడుతున్నా! ఇహ మీదట నువ్వు నాతో ఏ మాత్రమూ మితిమీరి ప్రవర్తించకూడదు!"

"నే నేనాడూ నీతో గాని, మరే స్త్రీతో గాని మితిమీరి ప్రవర్తించలేను.!"

ఇంతలోనే రాగిణి కంఠం రుద్ధమైంది. "బావా" అన్నది.

"ఏడ్వకు రాగిణీ! ఇంత చదువుకున్నావ్! ఎంతో ధైర్యశాలి వనుకున్నాను.! చంటి పిల్ల మల్లే ఈ కన్నీరేమిటి?"

రాగిణి రుద్ధ స్వరంతోనే నెమ్మది నెమ్మదిగా మాట్లాడింది. "అక్కయ్య నీ మీదనే తనవంచ ప్రాణాలూ నిలుపుకుంది. దాన్ని అన్యాయం చెయ్యకు, బావా! అది ఎంతో ప్రాణాలక్కు ఒదిగే పవిత్రతంతోటిది. నా అక్క అని నేను దాన్ని పొగడటం లేదు. దాన్ని చిన్నప్పటినుంచీ చూస్తున్నాను.! అంతకంటె పవిత్రమైన స్త్రీ నీకు దొరుకుతుం దనుకోను! అది ఏనాడో నిన్ను తన భర్తగా హృదయ పీఠం మీద ప్రతిష్ఠించుకుని పూజ చేసుకుంటోంది!"

"మనస్ఫూర్తిగా చెబుతున్నావా?"

"నా ఇన్నాళ్ళ [illegible] ఈ సందేహం ఎన్నాళ్ళ కలిగిందో నాకు బోధ పడటం లేదు.!"

"నేను రజనిని పెళ్ళాడతాను! సరా!"

"నిజంగానా?"

"ముమ్మాటికీ! ఇహ వెళ్ళు! ఉండు. నేను నీ కూడా వస్తాను!" మహీధర్ తలుపు తెరవగానే రాగిణి బయట పడ్డది.!

ఎదురుగా, కన్నీటి ధారలు చెంపలు కట్టిన ముఖంతో, భావహీనమూ, నిస్తేజమూ అయిన ముఖ భంగిమతో స్థాణువులా నిల్చున్న అక్కని చూచి, రాగిణి "అక్కా" అని గట్టిగా అరచి, ఆమె చేతులు చాచగా కౌగిలిలో కరిగి పోయింది.

"అంతా విన్నావా?...రజనీ!" అన్న మహీధర్ ప్రశ్నకు "ఔ"నన్నట్టుగా ఆమె తలూపింది.

"సిన్సియర్‌గా చెబుతున్నా! ఈ రోజుల్లో 'ఉన్నత విద్యలు' చదువుకునే అమ్మాయిల మీద నాకొక్కే సదభిప్రాయం లేదు. వాళ్ళు పాశ్చాత్య నాగరికతా నిలయాలై, చపల స్వభావాలతో—ఎటు గాలి వీస్తే అటు ఒరుగుతారని నాలో అనుమానం! నా అనుమానానికి కారణాలు కూడా లేక పోలేదు. 'ఉన్నత విద్యలు' చదవని వాళ్ళంతా పతివ్రతలానే అన్నది మరో ప్రశ్న. ఇది ఒక కొలికికి రాలేని సమస్యలు. వదిలేద్దాం!

"నాతో ఆమరణాంతమూ భార్యగా ఉండి, నా మంచి చెడ్డలకూ, కష్టసుఖాలకూ కీర్త్యపకీర్తులకూ భాగస్వామినిగా ఉండే స్త్రీని నేను పరీక్షించి మరీ ఎన్నుకోవటం అనుచితం కాదనుకుంటాను. ఈ పరీక్షలో నీకు కొంత మనఃక్లేశం కలిగించాను. అందుకు నువ్వే నెగ్గావు! ఇప్పుడు చెబుతున్నా - నువ్వు నా భార్య కావటం నీ అదృష్టం కాదు. నువ్వెవర్ని పెళ్ళాడినా వారిని సుఖ పెట్టగలవ్! నేను—నిన్ను తప్ప మరో స్త్రీని పెళ్ళాడితే నా ముఖాన సుఖమనే రాత ఉంటుందా అనేది నా దృఢమైన అనుమానం! నన్ను అన్యథా భావించకు రజనీ! అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ, నేను నీ వాణ్ణే!"

రాగిణి ఫక్కున నవ్వింది.

రజని నవ్వుకాని నవ్వు నవ్వింది.

వాళ్ళను వాళ్ళ ఇంటికి చేర్చేందుకని, తన గదికి తాళం వేసి, వాళ్ళతో కలిసి బయలుదేరిన మహీధర్ మనసులో ఆనందం గాలి పటంలా ఎగిరి రెపరెపలాడింది.

**Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, Club House Mount Road, Madras.**